# పిడుగు పడింది

వై. వెంకటేశ్వర్లు

"ఊఁ. త్వరగా, వచ్చేస్తోంది. చప్పుడు వినిపించడంలేదూ."

"చప్పున పో. కారుచీకట్లులో పెనుభూతంలాగా చీకటిని చీల్చుకుంటూ; వెలుతురు జిమ్ముకుంటూ వస్తోంది కనిపించడం లేదూ?"

"పిరికివాడవా; పాపం భయపడుతున్నావా? చావడానికి సిద్ధమైనవానికి భయం ఏమిటి?"

అని నా హృదయంలో ఎవరో గట్టిగా అరుస్తున్నారు.

"నేనా భయపడేదీ? ఎన్నటికి కాదు. గుండె నిబ్బరం చేసుకుని పట్టాలమీద తల అడ్డంగా పెట్టాను. శబ్దంచేసుకుంటూ క్రమంగా దగ్గరకు వచ్చేస్తోంది. పది నిముషాలు ఓపికపట్టు; తర్వాత నువ్వెవరవో అంటోంది నా హృదయం. అవును పదినిముషాలు చాలు ఈ కొనఊపిరిని ఎగరకొట్టడానికి, తిండి లేక కృశించిపోయిన, ఎండిపోయిన ఈ కట్టె నిర్జీవ మవడానికి.

"ఎదురుగా వచ్చేరైలు కనిపించకుండా ఉండడానికి గట్టిగా కళ్లుమూసుకున్నాను. రైలు చేసే చప్పుడు, దాని వేగం కలసి నా హృదయం మరింత ఎక్కువగా కొట్టుకునేటట్లు చేసాయి. కళ్లు మూసుకున్నా ఉద్వేగంవల్ల చెవులు మరింత తీవ్రంగా పనిచేస్తున్నాయి. రకరకాల శబ్దాలు వినిపిస్తున్నాయి. రక్తంమట్టుకు తీవ్రస్పందనంవల్ల, వేగంగా ప్రవహించి బుర్ర వేడెక్కేటట్లు చేస్తోంది. వెన్నెముకగుండా విద్యుచ్ఛక్తిలాంటిది త్వరితంగా ప్రవహించింది. సమయం వచ్చేటప్పటికి ఇంత పిరికివాడిని అవుతానని ఎన్నడు అనుకోలేదు. క్రమంగా భయంవల్ల దృష్టి తాత్కాలికంగా మందగించింది. కాని చెవులుమాత్రం అమానుషశక్తిని చేకూర్చుకున్నాయి.

"గాలి తిని బతకండి అన్నట్లు నన్నూ పిల్లల్ని వదిలేసి వెళ్ళిపోయారు కదూ? ఉద్యోగం దొరకిన వెంటనే ఉత్తరం వ్రాసి, వెంటనే వచ్చి తీసికెడతానన లేదూ? జ్ఞాపకంలేదూ? నేనూ పిల్లలు పడే ఆకటిబాధ మీకుమాత్రం తెలియదూ? మీకుమాత్రం ఆకలిదప్పికలు లేవా? ఇంటికి తిరిగిరండి ఆవేదనతో, దిక్కుమాలిన స్థితికి విచారిస్తున్న సానుభూతి ఆమెచూపులు చెబుతున్నాయి. 'మీ క్షేమమే నా క్షేమం' అన్నట్లు చూస్తూ ఇంటికి తిరిగి రండి అని చేతితో పిలుస్తోంది. కొందరు పిల్లలు ఆమె ఒడిలోనూ, కొందరు మెడచుట్టూ ఉన్నారు. వాళ్ళకళ్ళల్లోకూడా దిక్కుమాలిన స్థితికి సానుభూతి, నిస్సహాయత్వంగుర్తించి 'నాన్నా ఇంటికి రావూ' అన్న ఆవేదన నాకు గోచరించింది."

"లోకంలో వాళ్ళను అనాథలుగా చేసి, నీచుడిలాగ చచ్చిపోతున్నందుకు నా హృదయం అవమానంతో దహించుకుపోతోంది. ఎందుకు కొరగానివాడినై వ్యర్థంగా అశక్తుణ్ణిగా చావడంలో ఉన్న నీచత్వం నాకు గోచరించింది. కాని అట్లాంటి ఆలోచనలు బుర్రలోనికి రానీయకుండా

···· అనుకరణ ····



గట్టిగా నిర్ణయించుకుని, బలవంతంగా గట్టిగా కళ్లుమూసుకున్నాను. 'చావు' అనే మాటవల్ల కలిగిన భయం, ప్రపంచంలో ఇంకా బతికి ఉండా లనే వాంఛ నన్ను అశక్తుణ్ణి చేసాయి. ఒళ్ళంతా ఒక్కసారి జలదరించింది."

"ఇట్లా వొళ్ళు ఎందుకు జలదరిస్తోందో నాకు అర్థంకాలేదు !"

"అప్పుడే మరచిపోయావా? నేను, నీ సహాధ్యాయిని, ఎన్నాళ్లో నీ ప్రేమకోసం, నన్ను సొంతం చేసుకోవాలన్న తీవ్రవాంఛతో ఎన్నిసార్లు నన్ను అడిగావో? వెనుక జరిగిన సంగతంతా మరచితివో. జరిగినదానితో నువ్వు పనిలేదు. ఇప్పటికీ నా... ఇంకా నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నన్ను గుండె చీల్చి పరీక్షించుకో. నా మాట నిజం. మరిచిపోవాలన్నా కుదరా తప్పకుండా వస్తావని నాకు తెలుసు."

"వెళ్ళేటప్పుడు నువ్వు చీకటిలో మిలమిలా మెరుస్తూ చూస్తున్న నీ [illegible] కనురెప్పలతో, కనుపాపలు కదులుతూ ఉంటేనే ఆ మెరుపువల్లని జాడ ఇంకా నా కళ్ళముందు మెరుస్తూనే ఉంది."

"వొళ్లు ఎందుకు జలదరించిందో ఇప్పుడు నాకు అర్థమైంది. చావు చేతుల్లో చిక్కుకున్నా. ప్రణయం, వాంఛ ఇంకా నన్ను వదలిపెట్టలేదు. చావువల్ల వచ్చే నిరాశ మరింత తీవ్రంగా పని చేస్తోంది. కాని ఏ మూలో బ్రతికిఉండాలన్న ఆశ ఒక్కసారిగా లేచి 'హారిసో' అని ప్రేరేపించింది. లేవడానికి ప్రయత్నించాను. లాభం లేదు, ఏదో గట్టిగా నొక్కిపెట్టింది. చావు తప్పించుకోలేనన్నమాట నిశ్చయమైంది. చావు తప్పదురా భగవంతుడా అని అనుకోగానే నీరసం, బలహీనత ఎక్కువైంది. ఆ తరువాత ఏం జరిగిందో నాకు తెలియదు. ఇట్లా బతికిఉండడానికి ఇక్కడికి— అంటే హాస్పిటలులో, కాదు. కోర్టుకి—ఎట్లా వచ్చానో నాకు ఆశ్చర్యంగా, దైవలీలగా ఉంది."

అంటూ ఈవిధంగా ముగించాడు. ఇంజను చక్రాలు అతని మెడమీద ఎక్కలేదు కాని, ఇంజను డ్రైవరు మూర్ఛలో ఉన్నవానిని చూసి, బండి వేగం తగ్గించాడు. కాని ఇంజను ముందు భాగం ప్రక్కకు నెట్టివేసింది.


పేటనైజ్ చేసిన ఉన్ని దుస్తులు
మన్నికకు ప్రసిద్ధి.



"పేటనైజ్" చేసిన ఉన్ని నుండి తయారైన దుస్తులు ఎన్ని సార్లు ఉతికినప్పటికీ గ్రుంగవు. ఎల్లప్పుడూ అన్ని ఉతుకుల తరువాత నవ్యరూపంగా ఎప్పటివలె నిగనిగలాడుచుండును.

ఉన్ని
కుట్టు

P&B

పేటన్స్ అండ్ బాల్డ్విన్స్ లిమిటెడ్ వారిచే తయారుచేయబడినది